# ప్రార్థన
# 9

## చిన్న ప్రార్థనలు లేవు

అందరు ప్రార్థనయందు నమ్మకముంచుతారు ... అందరు ప్రార్థనను సందేహిస్తారు. కొందరు ప్రార్థనను కేవలం స్వీయ సలహాగా చూస్తారు; యితరులు బలమైన అద్భుతంగా చూస్తారు. ఇంకను ఈ రెండింటికి మధ్యలో ఉన్నట్లు తలంచుతారు. నేడు ప్రజలు ప్రార్థనను గూర్చి ఏదో ఒకటి నమ్ముతారు. కన్నీటిని కార్చే భావోద్రేకంనుండి ఉత్సాహంలేని కార్యకారణ భావంవరకు, వారు ఏదో రకమైన ప్రార్థనను అభ్యసిస్తారు. ఒక సువార్తికుడు – ఎదురు చూడబడినట్టి అతని డ్యూటీలో – రోగులకు పరిచర్య చేస్తూ హాస్పిటల్ వద్ద ఉన్నాడు. కఠినమైన శస్త్ర చికిత్సను ఎదుర్కొనబోతున్న ఒక సంఘ సభ్యుడు, "ప్రీచర్, నా కొరకు ఒక చిన్న ప్రార్థన చెప్పు" అని ఆ సువార్తికుని అడిగాడు. "లేదు! నేను చేయను! చిన్న ప్రార్థనలేవీ లేవు"! ఆమేన్! అంటూ ఆ సువార్తికుడు ఆ రోగికి దిగ్భ్రమ కలిగించాడట. సామాజిక కూడికలో పైపైకి చేసే ప్రార్థనలు నన్ను ఎంతో వేదన పెడుతూ ఉంటాయి, కాని అవి కొంత పని చేస్తాయి – అవి చేయబడవలసిందే. మన జీవితాల్లో దేవుడు అనుమతింపబడాలి, కోరబడాలి. శస్త్ర చికిత్స ఎదుర్కొనబోయే మనిషియందు మన మందరం జాలిపడతాం. అయితే అతడు రెండు ప్రాముఖ్యమైన తప్పులు చేశాడు: (1) తన అస్వస్థతలోని తీవ్రతను అతడు ఎదుర్కొనలేకపోయాడు; మరియు (2) విశ్వాసనీయమైన ప్రార్థనలో తన్ను తాను దేవునికి వదలుకోలేకపోయాడు. ప్రార్థన అద్భుతం కాదు. ప్రార్థన మర్మమూ కాదు. ప్రార్థన భూత వైద్యుని యొక్క మోసమైన సాధన కాదు. ప్రార్థన అనాగరికుల మూఢ నమ్మకం కాదు.

ప్రార్థన దేవుని ... సృష్టికర్తను, రక్షకుని, న్యాయాధిపతిని వేడుకొనుటయైయుంది! ప్రార్థన అదృష్ట మంత్రానికి కుదించకూడదు. రోగులు ఏమి కోరతారో నాకు తెలుసు – అయినా "చిన్న ప్రార్థన" అని వారడిగితే నేను హీనంగా చూస్తాను. ప్రార్థనను కేవలం నోటి పలుకుల విగ్రహానికి మార్చకూడదు. "పరుగుల మీద ప్రార్థన," లేక "అడిగే – ప్రార్థన" అనే పవిత్రతను పోగొట్టే స్థితికి ప్రార్థనను దించకూడదు. జీవితంలోను, ప్రార్థనలోను చాలవరకు నష్టం కలుగవచ్చు (మనం దేవునితో డీల్ చేస్తున్నాం!) "దేవుని సహవాసంలో ఉండడం" అని అలెగ్జాండ్రియావాడైన క్లెమెంత్ ప్రార్థనను పిలిచాడు. "చిన్న ప్రార్థనను" వల్లించకు. దానికి బదులు పగిలిన హృదయంతో సజీవుడగు దేవునికి విన్నవించుకో. మనం ఒకని కొరకు ఒకడు ప్రార్థించుకోవాలి (యాకోబు 5); ఏదియెలాగున్నా, "చిన్న ప్రార్థనను" ప్రార్థించడమనేది సువార్తికులకు రిజర్వు చేయబడింది!

అవును. నేను హాస్పిటల్ వద్ద ప్రార్థించుతాను (రోగులు "చిన్న ప్రార్థన" చేయమన్నప్పుడు). అవును, నేను ప్రార్థిస్తాను (వారు అడగనప్పుడు కూడా). ప్రార్థన ప్రేమయైయున్నది. ఉపదేశించడానికిని, గద్దించడానికిని ఆస్పత్రి చోటు కాదు. దేవునికి కృతజ్ఞతలు రోగులకోసం ప్రార్థించే పని కేవలం సువార్తికులది మాత్రమే కాదు. ప్రార్థన ఒక ప్రత్యేకమైన మనిషికి ఇచ్చి రహస్య సంకేతం కాదు. సహోదరులందరు సహోదరులందరికొరకు ప్రార్థించవచ్చు. "సువార్తికులను కాదు," "పెద్దలను నడిపించవలెను" అని యాకోబు అన్నాడు. దేవునికి రోగుల యెడల అక్కర ఉంది. ఏదియెలాగున్నా, మన క్రైస్తవ్యానికి రుజువు మన ఎత్తయిన అనుభవాలలోగాని లేక ప్రార్థన పనిచేసినప్పుడు గాని లేదని మనం ఎల్లప్పుడు జ్ఞాపకం చేయబడుతూ ఉండాలి. దేవుడు తన వశంలో ఉంచుకున్నాడు. కొన్ని సార్లు మనం ప్రార్థించుతాం ప్రజలు  స్వస్థపరచబడతారు; యితర సమయంలో మనం ప్రార్థన చేస్తాం ప్రజలు చనిపోతారు. ప్రార్థన ఏ వివరణలను యివ్వదు. ఆస్పత్రులను సందర్శించేటప్పుడు రెండు చిన్న సూత్రాలను గుర్తుంచుకోవాలి: (1) కన్పించు (2) నోరుమూసుకో. నీవు అక్కడున్నావ్, దేవుడు అక్కడ ఉన్నాడు. ఆనందించు!

దేవుడు ఉన్నందున, అడుగు, వెదకు, తట్టు! ఆస్పత్రిలో మనలో ఎక్కువ మంది ఔషధాన్ని గూర్చి వింటాం వ్యాధికి ఔషధం చిట్ట చివరిదైయుండవచ్చు, కాని అది దేవునికి కాదు! వైద్యుడు దేవుడు కాదు. డాక్టర్లు వైద్యం చేస్తారు, దేవుడు స్వస్థపరచుతాడు. కుటుంబం అతి "చెడ్డదాన్ని అంగీకరిస్తుందని" మనలో చాల ఎక్కువ మంది ప్రార్థిస్తారు. రోగి బాగుపడినట్టు ప్రార్థించు – అప్పుడు, మరణం వస్తే దావీదులా అంగీకరించు! మనం ఎందుకు ప్రార్థించుతాం? దేవుడు ప్రార్థనకు జవాబు యిస్తాడు గనుక! ప్రార్థన పూర్ణ హృదయం లేకుండ వెదకేవారికి కాదు. దేవునియందలి విశ్వాసంనుండి ప్రార్థన.

ఎక్కడ బలహీనత లేదో, అక్కడ దేవుని శక్తికి స్థానం లేదు. చిన్న బిడ్డ చెడు పటాన్ని గీయదు. ఆ చిన్న బిడ్డ ప్రయాసను మనం డంబంగా చెప్పుకొంటాం. నమ్మకమైన ఏ క్రైస్తవుడును భక్తిపూర్వకంగా చెడు ప్రార్థన చేయడు! ప్రార్థించు! తెలివితక్కువ తనం, విగ్రహారాధన, స్వార్థం లేకుండా ప్రార్థించు. బహు విపరీతమైన పరిస్థితులలోనైనా ప్రార్థించు. ఎందుకు? ఎందుకంటె చిన్న ప్రార్థనలు ఏవీ లేవు గనుక. నీ మోకాళ్లమీద ఉండి ప్రార్థించు, కాళ్లమీద నిలిచి ప్రార్థించు, దేవుని యొక్క మహిమను ఎదురు చూస్తూ!

# ప్రభువు ప్రార్థన

## (మత్తయి 6:9-13)

> "పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచబడు గాక; నీ రాజ్యము వచ్చు గాక; నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక, మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము. మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములు క్షమించుము. మమ్మును శోధనలోకి తేక దుష్టునినుండి మమ్మును తప్పించుము. రాజ్యము, బలము, మహిమయు నిరంతరము నీవైయున్నవి, ఆమేన్" (మత్తయి 6:9-13; లూకా 11:2-4 చూడు).

ఈ పాఠాలను వ్రాయడం నా పరిచర్యలో బహుగా తగ్గించుకునే అనుభవమైయుంది. ప్రార్థన భక్తి, దేవునికి లోబరచుకొనుటయైయుంది. నేను దేవునితో మాట్లాడగలను! నేను దేవుని ఆలకించగలను! దేవుడు నా జీవితంలో అనుదినం చురుకుగా ఉన్నాడు! ఇప్పుడు మనం "ప్రభువు ప్రార్థన" వద్దకు వచ్చాం. నా పేనా (pen) వణకుతుంది – ఇది పరిశుద్ధ భూమి. దీనివలన కొందరు ధర్మ సంకటంలో పెట్టబడ్డారు. వారు అలా ఎందుకు కావాలి? దీన్ని క్రీస్తు ఆదేశించాడు. అది ఆయనకు చెందుతుంది – పేతురుకు కాదు, పౌలుకు కాదు. ఒక రచయిత పుస్తకం చదువనవసరం లేదు – అది తనదైయుండేలా వ్రాశాడు – దాన్ని అతడు వ్రాశాడు. పాడే కొందరు దాన్ని దోషమని తీర్పు తీర్చుతారు. ఇది అధికమైన సమస్యను రేకెత్తిస్తుంది – ఒక లేఖనాన్ని (పాటగా) పాడడం తప్పా?

"మాకు ప్రార్థించుట నేర్పుమని" శిష్యులు అడిగారు. యేసు నేర్పాడు. ఆయన వారికి ఒక ప్రార్థన యిచ్చాడు. ఆయన వారికి ఒక సూత్రం, ఒక పారిభాషికా పద్ధతిని, ఒక పాటను, దేనినైనా తయారు చేయు పట్టీని యివ్వలేదు – ఆయన వారికి ఒక ప్రార్థనను యిచ్చాడు. ఈ చిన్న సరళమైన ప్రార్థనలో, ప్రార్థనా సూత్రాలన్నీ ఉన్నాయి. మనం ఎలా ప్రార్థించాలో ప్రభువు నేర్పింది యిది. "మీరు ప్రార్థించునప్పుడు ... చెప్పండి" అని లూకా బయలుపరచాడు. ఈ ప్రార్థనను కంఠత చేయడం లేఖనానుసారమైనదే. ఈ ప్రార్థనను ఉపదేశించడం లేఖనానుసారమే. (యేసు చేశాడు). ఈ (మోడల్) నమూనాలో అన్ని ప్రార్థనలు యిమిడి ఉన్నాయి. ప్రాథమికంగా, యిది సాధారణమైనది. ఇది బాల్యంనుండి వృద్ధాప్యంవరకు సంబంధం కలదైయుంటుంది. దీన్ని మనం ఊరకనే "దాటివేయాలా?" అది నమ్మదగనిదై ఉంటుంది.

ఒక అనంతమైన అంశం (ప్రార్థన) యిక్కడ కొన్ని సరళమైన మాటలకు కుదించ బడింది. కీర్తన. 23 తరువాత, ఇది బహు ఎక్కువగా ఉపయోగింపబడే బాగుగా ఎరిగిన లేఖన భాగమైయుంది. దాని క్లుప్తీకరణ దిగ్భ్రమ కలిగిస్తుంది. దీర్ఘ ప్రార్థనలు (దీర్ఘ ప్రసంగాలు కాదు) లేఖనాల్లో ఖండించబడ్డాయి. సంఘంలో చాలా సేపు ప్రార్థించే

వానిని గూర్చి ఒక వ్యక్తి యిలా అన్నాడు: "అతడు యింటివద్ద తన గదిలో చాలినంతగా ప్రార్థించడం లేదు." ప్రభువు ప్రార్థన ఒక నిమిషంలోపే చెప్పవచ్చు, అయితే అది విస్తారముగా గ్రహించదగినదై యుంది.

(1) మొదటి భాగం (దినాహారము) భౌతికమైన అవసరతలకు సంబంధించింది.

(2) రెండవది (క్షమాపణ) బాంధవ్య అవసరతలకు చెందింది.

(3) మూడవది (శోధన) ఆత్మ సంబంధమైన అవసరతలను సూచిస్తుంది.

లోతైన ప్రార్థన పూర్తిగా చిక్కులేనిదైయుంది. బైబిల్లోని గొప్పవారి ప్రార్థనలు, వాస్తవంగా, సరళత్వాన్ని ప్రదర్శించుతూ, విస్తరించి పలికే మాటలు అవసరము లేనిదై యుంటుంది.

మోడల్ ప్రార్థన పరిపూర్ణమైనది – అన్ని విషయాలలో అది సంపూర్ణమైనది. అది సరళమైనది చిన్నదైనా, దానికి ఏదీ చేర్చబడదు. అందులో స్తుతి, కృతజ్ఞతలు, నమ్మిక, విన్నపం, క్షమాపణ, నడిపింపు – ఉంది. అది కోట్ చేయడానికి బహిరంగ ఆరాధనకు స్థాపింపబడిన సూత్రం కాదు, కాని అది వెంటాడవలసిన నమూనా. దానితో పరిచయం కలిగియుండు.

## "పరలోకమందున్న మా తండ్రీ"

> పైన దేవుడు ఉన్నాడా?
> ఆయన ఎరుగునా? లక్ష్యపెట్టునా? కార్యం జరిగించునా?
> ఆయన నన్ను ఎరిగి నన్ను గూర్చి లక్ష్యపెట్టునా?

ఇది నరుని యొక్క సత్యమైన స్థితి. ఇందుకు నరుడు ప్రార్థనను కోరతాడు. ఈ ప్రశ్నలన్నిటికి ప్రభువు జవాబు చెప్పాడు. "అవును!" ఇది మహత్తరమైన ప్రతిపాదన. మన ఘనత స్థాపింపబడుతున్నప్పుడు సహితం మన వినయం అభయంగా యివ్వబడింది.

**"తండ్రీ"!** లోకం దేవుని ఎన్నడు తండ్రిగా చూడలేదు. యూదులు దేవుడు తండ్రియనే భావనను యూదుల దేశమంతటి రూపంగానే వర్తింపజేసికొన్నారు. "దేవుడు – తండ్రి" అనే వ్యక్తిగతమైన భావనను వారు ఎన్నడు ఆలోచింపలేదు. దేవుని తండ్రిగా యేసు బయలుపరచాడు (మత్తయి 7:11, 12; లూకా 11:11–13). సిలువలో యేసును దేవుడు పాపముగా చేసినప్పుడు మాత్రమే యేసు దేవుని "దేవా" అని పిలిచాడు. క్రొత్త నిబంధనలో దేవుడు "తండ్రియని" కనీసం 360 సార్లు పిలువబడ్డాడు. దేవుడు ఎవరిని నిర్దేశింపని న్యాయాధిపతి కాదు, ఆయన ప్రేమాస్వరూపియైన తండ్రి. తనకు హీనమైన తండ్రి ఉన్నందుకు మార్టిన్ లూథర్ దేవుని తండ్రిగా ఆలింగనం చేసుకోలేకపోయాడు, దేవుడు తానే గొప్ప దీవెనయైయున్నాడు. మత సంబంధంగా తప్పిపోయిన కుమారునికి తన తండ్రి యొక్క డబ్బు కావాలి కాని తండ్రి అక్కరలేదు. పశ్చాత్తాపపడిన – తప్పిపోయిన – కుమారునికైతే – తండ్రి కావాలి. దేవుడు మన తండ్రి! ఇది ప్రేమకు ప్రేమ యొక్క ప్రత్యుత్తరం. ఆరాధనకు పాత్రుడైన ఆరాధనలో ప్రోత్సాహమైయుంటాడు. ఆయనను చూడడం ఆయనను ప్రేమించడమైయుంది. ఆయనను ప్రేమించడం ఆయనను ఆరాధించడమైయుంది.

**"అబ్బా"!** యేసు యింకా ముందుకు వెళ్లాడు. తండ్రికి ఆయన "అబ్బా" అనే అరామీ పదాన్ని ఉపయోగించాడు. యూదుల పిల్లలు ముందుగా నేర్చుకునే మాటలు – "అబ్బా," "ఇమ్మా" – "నాయనా," "అమ్మా" అనేవి. తండ్రితో యేసుకున్న బాల్యం మనకు దిగ్భ్రమ కలిగిస్తుంది. అది ఎంతో గాఢమైనది, అయినా వ్యక్తిగతమైనది. మత సంబంధమైన ప్రార్థనలన్నిటిలో, "అబ్బా" అనే మాటకు సాటియైనది ఏదీలేదు. దేవునితో యేసునకు ఉన్న ఏకైక బాంధవ్యాన్ని వ్యక్తపరచుతుంది. – ఆయన దేవుని ఏకైక కుమారుడు. అలాటి శక్తివంతమైన బాంధవ్యాన్ని ఆయన మనతో పంచగోరినట్టు ప్రభువు తేటపరచాడు (గలతీ. 4:6 చూడు). ప్రార్థనలో అతి గొప్ప బహుమానం దేవుడే!

**"మా తండ్రీ."** దేవుని గూర్చి లోకానికి ఏకైకమైన భావాన్ని యిచ్చాడు – దేవుడు ప్రేమగల తండ్రి. ఇది విగ్రహారాధనా లోకాన్ని మాత్రమే గాక, యూదా జనాంగానే కుదిపివేసింది. యూదులు "వారి తండ్రి" అనుకున్నారు, "మన తండ్రి" అనుకోలేదు. తాను "దేవుని కుమారుడని" చెప్పుకొనినందున కొన్ని మార్గాలలో యూదులు యేసును సిలువ వేయలేదు. ఆయన శరీరధారియై ఉన్న దినాలలో యూదులు "మెస్సీయా" కొరకు కాంక్షిస్తున్నారు. ఆ దినాల్లో అనేకమంది "అబద్ధ క్రీస్తులు" లేచారు. ఈ "మెస్సీయా" దేవుడైయుండి దేవునినుండి వచ్చినవాడైయుండాలి. "ఆయన మనుష్య కుమారుడై నందున" యూదులు అక్షరార్థంగా యేసును సిలువ వేయించారు. ఆయన సార్వత్రికత్వం వారి సంకుచితాన్ని నశింపజేసింది. ఆయన వారికొరకు మాత్రమే కాదు – ఆయన జీవించి అందరికొరకు మరణించాడు. ఆయన అన్యజనులకొరకు కూడా మరణించాడు! గర్విష్టులైన యూదులు ఈ సత్యాన్ని అంగీకరించలేకపోయారు. ప్రభువు యొక్క ప్రార్థనలో కేంద్రమైయున్న చర్చనీయాంశం – ప్రతి వ్యక్తికి అమూల్యమైనదైయుంది. అయినా, "నేను," "నన్ను" అనే వ్యక్తిగతమైన సర్వనామాలు అందులో ఉపయోగింపబడలేదు. "మా తండ్రీ" అనేది ఆ ప్రార్థన అంతటి నడకను నిలిపియుంచుతుంది. ఆరాధింపబడే ఆయనకు విశ్వాసికి ఉండే బాంధవ్యాన్ని యేసు మొదటిగా సూచించాడు. "మా తండ్రీ అని చెప్పండని" యేసు తెలిపాడు. దేవుడు తండ్రియైయున్నది మానవ సహోదర తత్వంయొక్క అవసరతను తెచ్చింది. తన సహోదరుని ద్వేషించుతూ పెద్ద కుమారుడు తన తండ్రిని ప్రేమించలేడనే విషయాన్ని లూకా 15లో నేర్చుకోవలసి వచ్చింది. దేవుని మహిమపరచు! భీకరమగు దేవుని గొప్ప నామాన్ని, సర్వశక్తుడగు దేవుని యొక్క సంపూర్ణమైన ఆధిపత్యాన్ని మహిమపరచు.

## "నీ రాజ్యము వచ్చు గాక. నీ చిత్తము నెరవేరును గాక"

ప్రార్థన దేవునితో సహవాసమైయుంటుంది. అది స్నేహము – కేవలం క్రమశిక్షణయే కాదు. అది బాంధవ్యం – నాట్య ప్రదర్శనం కాదు. దేవుని రాజ్యాన్ని గూర్చి నేడు అనేక తప్పులు చేయబడుతున్నాయి. (1) కొందరు ప్రజలైతే దానిని బహిష్కరించారు, అది కేవలం అలక్ష్యం చేయబడింది – బయటికి త్రోసివేయబడింది. కుప్పతొట్టిపాలు చేసిన మరియొక బైబిలు పదం "రాజ్యము." మనోతత్వ శాస్త్రంలోనికి వచ్చింది, దైవతత్వ శాస్త్రం వెలుపలికి వెళ్లింది. రాజ్యమా? దాన్ని మరచిపో! (2) ఇతరులు దానిని సంస్థ

రూపానికి మార్చారు. రాజ్యము అంటే దేవుని ఏలుబడి, సింహాసం, మన జీవితాలలో ఆయన అధికారమునైయుంది. అది క్రీస్తు సంఘంగా జీవించబడుతుంది.

"దేవునికి నేను ఒక సంగతి చెప్పాలి" అని ప్రార్థనలో మనం సాధారణంగా అనుకుంటాం. "దేవుడు నీకు చెప్పవలసిన ఒక విషయం ఉంది" అని ప్రభువైన యేసు అంటాడు. మన యిష్టాలను దీవించుమని దేవుని అడగడం కంటె ప్రార్థన యింకను మించినదైయుంది – ఆయన చిత్తం చేసేలా అది డ్యూటీకి రిపోర్టు చేయడమైయుంది."నీ చిత్తము మార్చబడును గాక" అనికాక, "నీ చిత్తము నెరవేరునుగాక" అని ప్రార్థించ నేర్చుకోవాలి. నా జీవితాన్ని నేను ఏలడాన్ని విడిచి నా దేవుడు ఏలేలా చేస్తుంది. ఇది లోబరచుకొనే, ఉపేక్షించుకొనే, మృతినొందే, వదలుకొనే, సమర్పించుకొనే ప్రార్థనయైయుంది. "నీ చిత్తము నెరవేరును గాక అనడంలో – తండ్రీ, పరలోకపు కండ్ల ద్వారా నేను భూలోకాన్ని చూతును గాక" అనేది నిజమైన ప్రార్థనకు గల గురి. ప్రార్థన అహమును లోబరచుటయై ఉంది. ప్రార్థన శిష్యరికం యొక్క శ్వాసయైయుంది. దేవుని మనం ప్రార్థనలో కలిసికొనక ఉన్నట్టయితే, మనం ఆయనను కలిసికొననేలేం. దేవుని ఆనందింపజేసే బిడ్డగా నేనుండాలి! "నీ చిత్తము నెరవేరును గాక" "దేవుని రాజ్యం వచ్చినప్పుడే," ఆయన చిత్తం జరుగగలదు! దేవుని సహాయముతో "నా చిత్తము నెరవేరును గాక" అనేది ప్రార్థన కాదు గాని, "నా సహాయముతో నీ చిత్తము నెరవేరును గాక" అనేది ప్రార్థన. దేవుని రాజ్యంలో ఉండడమంటే దేవుని రాజుగా చేయడమే! క్రీస్తువారికి ఒకే జాడ మనస్సు ఉంది – అది చిత్తం జరిగించడం. మతమనేది నీ మార్గములో పోయే బస్సును ఎక్కడం కాదు. జాన్ వెస్లీ యిలా అన్నాడు: "మనకు కావలసింది దేవుని చిత్తమంతా తెలిసికోవాలనే కోర్కె, దాన్ని చేయాలనే స్థిరమైన తీర్మానం." "... నాలో నా అహమునకు సంబంధించి దేనిని విడిచిపెట్టకు" అని ఒక కవి చెప్పినట్టు మనం ప్రార్థన చేయాలి. రెండు వాస్తవాలు గుర్తు ఉంచుకోవాలి: (1) మనం ఆలకించినట్టయితే దేవుని వినగలం. (2) దేవుని చిత్తంలో ఉన్నప్పుడు క్రైస్తవులు ఏదైనా చేపట్టగలరు.

## "మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము"

మతము కొందరికి వింతైన సంగతులను జరిగిస్తుంది. "రాత్రి భోజనపు మతస్థులు" – "పరలోక సంబంధమైన సంగతులు భూ సంబంధమైన అవసరతలతో" ముడివేయ బడినవని చూచి దిగ్భ్రమచెందారు. మనకు అక్కర లేనిది ఏది మన తండ్రికి అక్కరగా ఉండదు. ఈ గొప్ప ప్రార్థన యొక్క కేంద్రంలో దేవుని చిత్తంనుండి యేసు భూ సంబంధమైన ఆహారానికి వెంటనే వచ్చాడు. ఆహా, ఏలాటి రక్షకుడు! అది ఏలాటి ప్రార్థన! దేవునితో ఏదీ సామాన్యమైనది లేదు.

మాట్లాడుతున్న ఆహారం – "దినాహారం." "రేపటి ఆహారం" కొరకు యేసు ప్రార్థించలేదు. అది ఆహారం – బిరియాని కాదు, మరొకటి కాదు. మన్నా ఒక్కోరోజుకు మాత్రమే కూర్చుకోవలసి ఉంటుంది. దేవుడు మనకు అనుదినం అనుగ్రహిస్తాడు. ఇది మన విశ్వాసం.

దీన్ని మనం గ్రహించడం కష్టం. నేటి ప్రపంచంలో అనేక చోట్ల ఉన్నట్టు, ప్రభువైన యేసు యొక్క భూనివాస కాలంలో, ప్రతిరోజు బ్రదుకుతెరువుకు కష్టంగా ఉండేది. సమృద్ధి మనలను మోసగించుచుతోంది. ధనవంతులకు చాలా ఉంది – అత్యధికంగా కావచ్చు. వారు ధనవంతులు వారికి ఏ కొదువలేదు. అయినా, దేవునియందు మాత్రమే మనం జీవించుచున్నాం, ఉనికి కలిగియున్నాం (అపో. 17:28). మనిషికి అనుదినాహారం కావాలి, మరియు నరునికి దేవుడు కావాలి.

## "మా ఋణములను క్షమించుము"

యేసు ఎంతటి జ్ఞానియైయున్నాడో! ఎంత వాస్తవమో! "క్షమించు క్షమించకపో, అది ప్రశ్న." అనుదిన ఆహారం అవసరమైన ప్రతివానికి అనుదిన క్షమాపణ అవసరం. మనం ప్రార్థించేదాన్ని మనం అచరించవలసిన అవసరం ఉంది. క్షమాపణ యొక్క రహస్యమేమి? దేవుడు మనలను క్షమించేలా చూచుకోవాలి. అందరు దాటవలసిన వంతెనను మనం నాశనం చేయకూడదు. ఈ ప్రార్థనయందు క్షమాపణ నొక్కి చెప్పబడింది. నాకు దేవుని క్షమాపణ అవసరం! నేను నిన్ను క్షమించాలి. ఇది జీవితానికి క్లిష్ట సమస్య. మారుమనస్సు పొంది, ఒప్పుకొని, నిస్సహాయులుగా ఉండడం కష్టం. "మేము మా రుణస్థులను క్షమించిన ప్రకారం" అనేది కష్టతరమైన ప్రయోగమైయుంటుంది.

దేవుని క్షమాపణను మనం అంగీకరించగలమా? ఇతరులను మనం క్షమించగలమా? శోధనలు అధికమౌతాయి. జీవితం అపాయకరమైనది. సాతాను బ్రదికియున్నవాడై భూలోకంలో ఉన్నాడు! ప్రభువు దానిలో చేర్చిన విన్నపములన్నీ అవసరతను అంగీకరించునవే. మనము నిస్సహాయులం, నశించినవారం. మనకు దేవుడు కావాలి. మనకు సహాయం కావాలి. దేవుని నడిపింపు మనకు క్షేమకరం. మనం అధికంగా శోధింపబడనీయకుండ చూడడం మాత్రమేగాక, తప్పించుకునే మార్గాన్ని సహా ఆయన ఏర్పాటు చేస్తాడు (1 కొరింథీ. 10:12, 13). మనం దీర్ఘంగాను, బిగ్గరగాను ప్రార్థిస్తాం. యేసు ప్రార్థనను ఆరు ప్రతిపాదనలలోనే నేర్పించాడు! ఈ ప్రార్థనను ప్రార్థించితే మన హృదయాలలో వినయం, ఆధారపడడం పని చేస్తుంది. దీర్ఘ ప్రార్థనలు చేయలేవు.

యేసు ఈ ప్రార్థనను దేవునితో ఆరంభించాడు; దాన్ని దేవునితోనే అంత మొందించాడు. "రాజ్యము, శక్తియు, మహిమయు నిరంతరము నీవైయున్నవి" (మత్తయి 6:13). ఆమేన్ మరియు ఆమేన్.

"ప్రభువా, నేను ప్రార్థనయందు నమ్మికయుంచను.
నేను నీయందు విశ్వాసముంచుచున్నాను.
విశ్వాసంతో ప్రార్థన చేయ నాకు నేర్పించండి."